వైఎస్ఆర్
# కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శనివారం 11 అక్టోబర్ 2025


## జిల్లా కలెక్టర్,ఎస్పీ నీ కలిసిన శ్రీశైలం చైర్మన్ పోతుగుంట



రాజంపేట,అక్టోబర్ 10 ప్రభాతవారా _త్రయచోటలోని కలెక్టర్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను శ్రీశైలం ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ నాయుడు శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అలాగే అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ని కలిసి మొక్క ఇవ్వడం జరిగింది. నూతనంగా జిల్లాకు వచ్చిన అధికారులను శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా విషయాల పైన చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ , 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రాజు , జానం బాలాజీ, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## విశేష అలంకారంలో శ్రీ భద్రకాళిని.

చిట్వేలి,అక్టోబర్ 10,ప్రభాతవార్త: స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం సందర్భంగా స్వామి,అమ్మవార్లకు అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలు తీర్చే జగజ్జనని అమ్మవారి విశేష అలంకారాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. రాహుకాల పూజలు, సామూహిక కుంకుమార్చన చేపట్టారు. ఆలయ పెద్దలు భక్తాదులందరికీ తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.



# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్...



రాయచోటి అక్టోబర్ 10 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ ల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి తో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతినెల స్కూల్లో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలను విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయం చేసుకొని మరింత అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు ఇంకా అవగాహన కార్యక్రమాలు పెంచాలని తెలిపారు. అదేవిధంగా తదుపరి జరగబోయే సమావేశంలో జిల్లా డీఈవో, ఇంటర్మీడియట్ విద్యాధికారులు, రైల్వే అధికారులు, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ..యాంటీ డ్రగ్స్ పై జిల్లాలో ఇప్పటివరకు 2110 గాను గ్రామాలలో1550, కాలేజీలు,ఉన్నత పాఠశాలలో 560 మరియు డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాన్ని జిల్లా మొత్తం 205కు గాను గ్రామాలలో 55, స్కూల్స్, కాలేజీలలో 150 అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. జనవరి 01 నుండి అక్టోబర్ 10 వరకు జిల్లా మొత్తంలో ఎనిమిది గంజాయి కేసులు పెట్టడం జరిగిందని 51.05 కేజీలు సీజ్ చేయడం జరిగిందని, 38 మంది నిందితులను గుర్తించడం జరిగిందని, వారిలో 33 మంది అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే సిసి టీవీ,డ్రోన్ల ద్వారా పర్యవేక్షించడం అదుపులోకి తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఇంకా అవగాహన కార్యక్రమాన్ని పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికను ఉపయోగించుకుని డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.అనంతరం డ్రగ్స్ గంజాయి నేరం, డ్రగ్స్ వద్దు స్కిల్స్ ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో, వివిధ రకాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మసూదన్ రావు,రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్,జిల్లా అటవీ శాఖ అధికారి, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు , డి.ఎస్.పి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరుసు మహోత్సవాలను.. విజయవంతం చేయాలి !..

### ....పీఠాధిపతులతో కలిసి ఉరుసు మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..

### ....నవంబర్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉరుసు మహోత్సవాలు.. ....జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్



కడప, అక్టోబర్ 10 ప్రభాతవార్త మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గా (పెద్దదర్గా) ఉరుసు మహోత్సవాలను అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించేందుకు... అన్ని శాఖలు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కడప అమీన్ పీర్ దర్గా లోని ముషాయిరా హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ప్రచారం ఏర్పాట్లపై.. అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని అధ్యక్షతన.. సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాదవి రెడ్డి, కడప నగర మేయర్ ముంతాజ్ బేగం, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. ...... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... "మన కడపలో మన పండుగ"గా భావించే కడప అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను అందరూ కలసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను కోరారు. మళ్ళీ ఉరుసు మహోత్సవాలకు కొన్ని రోజుల ముందుగానే.. అన్నిరకాల ఉత్సవ ఏర్పాట్లను.. ఒక్కోశాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కడప నగర మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలని, పురుషులకు స్త్రీలకు వేరువేరుగా మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, సురక్షితమైన తాగునీరు ఏర్పాటు చేయాలని, హై మాస్ లైట్లను చేయాలన్నారు. విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్తు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లకు ఇరువైపులా.. ఉరుసు మహోత్సవాలు సమయంలో ఆయా పరిసరాల్లో.. క్రమం తప్పకుండా సోడియం హైపోక్లోరైడ్,బ్లీచింగ్ పౌడర్ ను చల్లించే ఏర్పాట్లు చేయాలన్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ఏడాది ఉరుసు మహోత్సవాలకు వచ్చే భక్తు లకు సౌలభ్యం, సమాచారం కోసం.. రైల్వేస్టేషన్, బస్ స్టేషన్, ఎయిర్ పోర్టులలో దర్గా కమిటీ తరపున వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అధిక సంఖ్య లో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు.అన్ని శాఖల సమన్వయంతో అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.

......ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మాట్లాడుతూ... శతాబ్దాల నాటి చరిత్ర కలిగిన ప్రఖ్యాత అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను..మత సామరస్యాన్నిప్రతిబింబించేలా... ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు.ముందస్తు ప్రణాళికతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. అందుకోసం అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం అధికారులు,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కుల,మతాలకు అతీతంగా అందరూ భాగస్వాములై ఘనంగా నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ అన్నారు. తమ కోరికలు తీరుతాయనే నమ్మకంతో దేశవ్యాప్తంగా ప్రజలు ఇక్కడికి హాజరవుతారన్నారు. అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కూడా భాగస్వామ్యం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.నగర పాలక సంస్థ వారి సహకారం తో..పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు.

# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమం అన్నమయ్య జిల్లాకు ఒక వరం కానుంది

### 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ ....జిల్లా కలెక్టర్




రాయచోటి, అక్టోబర్ 10: ప్రభాతవార్త

ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమం అన్నమయ్య జిల్లాకు ఒక వరం కానుందని 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి అక్టోబర్ 11న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్లోని నాలుగు జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు. అన్నమయ్య జిల్లాకు అతి పెద్ద వరం వరించిందన్నారు. ఖిప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనఖి పథకంలో అన్నమయ్య జిల్లా కు చోటు లభించిందన్నారు. దేశంలో 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో ఈ పథకం అమలు చేయనుండగా అందులో అన్నమయ్య జిల్లాకు చోటు లభించిందన్నారు. ఈ పథకానికి 202526 ఆర్థిక సంవత్సరం నుంచి ఆరేళ్లపాటు ప్రతి ఏటా రూ.24,000 కోట్ల రూపాయలను కేటాయిస్తారన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి కనీసం ఒక జిల్లాను ఈ పథకానికి ఎంపిక చేస్తున్నారన్నారు. వ్యవసాయంలో తక్కువ ఉత్పాదకత, క్లిష్టతర వ్యవసాయ పరిస్థితులు మరియు సగటున తక్కువ వ్యవసాయ రుణాలు తీసుకునే పరిస్థితులు ఉండే కనీసం ఒక జిల్లాను ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు మరియు సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 05 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. కేవలం వ్యవసాయ శాఖ మాత్రమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, పశుసంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాలకు నీతి ఆయోగ్ నాబార్డ్ తదితర శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొత్తం 11 శాఖలకు సంబంధించిన 36 కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు జోడించి 73 సూచికలలో కనీసం 46 సూచికల ఫలితాలను రాబట్టే విధంగా ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాకు చోటు లభించడం కోసం ఎంతో కృషి చేశానని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మరియు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి లేఖల ద్వారా తన అభ్యర్థనను తెలపడం జరిగిందని, తన అభ్యర్థనకు స్పందనగా ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రివర్యుల చొరవతో అన్నమయ్య జిల్లా ఈ పథకంలో భాగస్వామ్యం అయ్యిందన్నారు. తాను అన్నమయ్య జిల్లాను ఎంచుకోవడానికి కారణాలను వివరిస్తూ.... ఈ సంవత్సరం జనవరిలో కలెక్టరేట్కు వచ్చి వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష చేసినప్పుడు అన్నమయ్య జిల్లా దయనీయస్థితి అర్థమైందని అన్నమయ్య జిల్లా భౌగోళిక మరియు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆకాంక్షిత జిల్లాలలో చోటు కల్పించేందుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నాను అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ వల్ల ప్రయోజనాలను
# ప్రజలకు వివరించండి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన సూపర్ జీఎస్టీ వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనాలను వివరించి వాటిపై అవగాహన కలిగించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్రారెడ్డి మరియు జీఎస్టీ అధికారుల ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్స్ కు సంబంధించిన పరికరాలపై జిఎస్టి వల్ల తగ్గిన ధరలను వివరిస్తూ స్థానిక జార్జి కారోనేషన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను ప్రజలందరికీ తెలపడమే లక్ష్యంగా సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరిట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన తెలిపారు. జీఎస్టీ 2.0 తగ్గింపు ప్రయోజనాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దాదాపు 8000 కోట్ల రూపాయల పన్ను ను వదిలి ప్రజలకు ప్రయోజనం అందిస్తోందని వివరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ విషయాన్ని పట్టణ ప్రజలందరికీ తెలపాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్లు జ్ఞానేంద్ర రెడ్డి, రాజా నరసింహారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు చక్రా నాయక్, హనుమంత్, మెప్మా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



## మదనపల్లె డివిజన్ క్రీడల్లో కలికిరి విద్యార్థుల సత్తా

హైజంప్, పరుగు పందెల్లో మొదటి స్థానాలు

- జిల్లా స్థాయికి ఎంపిక



## పిపిపి విధానంతోనే మెడికల్ కళాశాలలు అభివృద్ధి

### టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు






## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం:" సందర్భంగా ర్యాలీ మరియు న్యాయ విజ్ఞాన సదస్సు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప డాక్టర్ సి.యామిని వారి సూచనల మేరకు గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు రిమ్స్ ఆవరణం లో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ వారి సహకారంతో కడప నగరం రిమ్స్ ఆవరణం లో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ నందు "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం" ను నిర్వహించడం జరిగినది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2025 కోసం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం థీమ్: "సేవలకు ప్రాప్యత: విపత్తులు మరియు అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం". ర్యాలీ: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ కడప మున్సిపల్ కార్పొరేషన్ నుండి మహావీర్ సర్కిల్ వరకు నిర్వహించడం జరిగినది.

ర్యాలీలో వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఎన్జీవోలు, పారా లీగల్ వాలంటరీ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాముడు, వైయస్సార్ కడప జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్లు, స్టూడెంట్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులైన మనోహర్, ప్రవీణ్ కుమార్, అక్బర్ అలీ, పారా లీగల్ వాలంటరీలు దశరథ రామిరెడ్డి జె.ఎల్.శ్రీనివాసరావు మరియు మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు పాల్గొన్నారు

## అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ పై
# పి.డి యాక్ట్ ప్రయోగం



రాజంపేట,అక్టోబర్ 10 ప్రభాతవా ర్త

ఎర్ర చందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ పై పి.డి.చట్టం ప్రయోగిస్తూ కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వులు జారీ చేశారు. దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటకు చెందిన ఇరగం రెడ్డి ఎరగం రెడ్డి నాగ దస్తగిరి రెడ్డి గత ఎనిమిది సంవత్సరాలుగా ఎర్ర చందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. 2014 వ సం. నుండి ఇప్పటివరకు కడప జిల్లాలో ఇతని పై 128 కేసులు ఉండగా అందులో 90 ఎర్ర చందనం కేసులు , 38 దొంగతనం కేసులు నమోదయ్యాయి. గతంలో ఇతనిపై మూడుసార్లు కడప జిల్లా అధికార యంత్రాంగం పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపారు.

## ప్రైవేటు రంగంలో 75 రిజర్వేషన్లను పునరుద్ధరించి అమలు చేయాలి

### ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు డిమాండ్




ప్రొద్దుటూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు రంగంలో 75 శాతము స్థానికంగా రిజర్వేషన్లు పునరుద్ధరించి వెంటనే అమలు చేయాలని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎన్జీవో హోం నందు రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పూజారి పెద్దరాజు కే నాగేంద్ర సాకే నారాయణస్వామి పసుపులేటి శివకృష్ణ పసుపులేటి చంద్రబాబు బద్దల సుబ్బరాయుడు వేంపల్లి నాగేంద్ర ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ నిత్యపూజాస్వామి దేవస్థానం చైర్మన్ గా జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్

### ఎండోమెంట్ ఇంచార్జ్ ఈవో శ్రీధర్

సిద్ధవటం అక్టోబర్ 10 ప్రభాతవార్త



నిత్య పూజ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలిని కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారని నిత్య పూజేశ్వర ఇన్చార్జి ఈవో శ్రీధర్ తెలిపారు ఆలయ చైర్మన్ గా జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ పాలకవర్గ సభ్యులుగా, పి మల్లేశ్వరి, పి వసంత, బి వెంకటసుబ్బయ్య, వి కృష్ణయ్య, ఆర్ పార్వతమ్మ, సి వెంకటసుబ్బయ్య, కె రాజేశ్వరి, జె శివారెడ్డి, కే రూప, నియమితులైనట్లు ఈవో శ్రీధర్ తెలిపారు

ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నిత్యపూజస్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేసి భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేస్తామని ఆలయంలో మహిళా భక్తులకు స్నానపు గదులు, పంచలింగాల గుడి వద్ద నుండి వెళ్లే రహదారి అభివృద్ధికి, కృషి చేస్తానని తనకు ఆలయ చైర్మన్ గా ఎంపికకు సహకారం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాజంపేట టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శనివారపు మోహన్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు దశరథ రామనాయుడు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి నూర్ భాషా దూదేకుల రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి టిడిపి మాజీ మండల కన్వీనర్ మామిడి వెంకటసుబ్బారెడ్డి మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయభాస్కర్ రెడ్డి సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల బాలిరెడ్డి బీసీ సంఘం నాయకుడుసిద్దయ్య తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు చైర్మన్ రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రకృతి వనరులపై కార్పొరేట్ దోపిడీ ఆపాలి.

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 10, ప్రభాత వార్త :




ప్రకృతి వనరులపై కార్పొరేట్ దోపిడీ, అభివృద్ధి పేర జరిగే దారుణమైన విధ్వంసం ఆపాలని పౌరహక్కుల సంఘం కడప జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు అన్నారు. మిత్రజ్యోతి, విరసం, జనవిజ్ఞానవేదిక సంయుక్త ఆధ్వర్యంలో "అభివృద్ధి పేరుతోచత్తిస్‌గఢ్‌లోపం జరుగుతోంది" పుస్తక పరిచయ సభ జెవివి ఆఫీసు నందు శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్, అధ్యక్షులు వేంపల్లి రాజశేఖర్, పల్లవోలు రమణ, ఆరవేటి చంద్రశేఖర్, దేవానంద్, డా. మురుకూటి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగాసన పోటీల్లో వెలుగు విద్యార్థిని ప్రతిభ

మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త




జాతీయస్థాయిలో జరిగిన యోగాసన పోటీల్లో వెలుగు ప్రత్యేక పాఠశాల విద్యార్థిని జి.మధులత విశేష ప్రతిభ కనపరచి రెండవ స్థానాన్ని దక్కించుకొంది. ఇటీవల ఢిల్లీలోని మొరార్జిదేశాయ్ నేషనల్ ఇన్స్టూట్ ఆఫ్ యోగా ప్రాంగణంలో యోగాసన భారత్ వారు నిర్వహించిన బాలికల అండర్-17 పోటీల్లో వెలుగు విద్యార్థిని ద్వితీయ స్థానంలో గెలుపొంది సిల్వర్ మెడల్స్‌ను సాధించింది. జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో పాల్గొని ద్వితీయస్థానంలో గెలుపొందడానికి కారకులైన యోగా మాస్టర్ అనిత, వెలుగు స్కూల్ కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది శాలువతో సత్కరించి మెమోంటోను అందజేశారు. అదే విధంగా యోగాలో అత్యంత ప్రతిభను చూపి ద్వితీయస్థానంలో వెండి పతకం సాధించిన మధులతను కూడా శాలువతో సత్కరించారు. దివ్యాంగురాలైన మధులత జాతీయ స్థాయి యోగాలో రాణించడం పట్ల వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుడు రాధాకృష్ణన్ ను. పరామర్శించిన యువ నాయకుడు సాయి



వికాస్ రెడ్డి ఓబులవారిపల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10 ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంబడి రాధాకృష్ణ బ్రెయిన్ స్ట్రోక్ తో ఆసుపత్రిలో . చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు. ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని ఆసుపత్రిలో రాధాకృష్ణను పరామర్శించారు అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని ఎంత ఖర్చయినా పరవాలేదని డాక్టర్లకు సోషల్ ఇచ్చారు అనంతరం బుజ్జివారిపల్లి పట్టణాలలో పలువురికి ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు సాయి వికాసిరెడ్డిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దోమలను నివారించేందుకు చర్యలు తీసుకోండి .

## తొట్టిగారి పల్లె వైద్య అధికారి సౌమ్య.

బద్వేల్ అక్టోబర్ 10, ప్రభాతవార్త



దోమలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, తొట్టిగారి పల్లె వైద్య అధికారి సౌమ్య అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె వనంపుల సచివాలయం పరిధిలోని నంది పల్లె ,టీజీపల్లి లో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. దోమలను పూర్తిగా నివారించాలంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దోమ కాటు వలన మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వస్తాయన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్యలు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఇంటింటిలో నిల్వ ఉన్న నీటిని పారవేయాలన్నారు. దోమల నియంత్రణను ప్రజల సహకారంతో అదుపు చేయాలన్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదన్నారు. లార్వాను పూర్తిగా నివారిస్తే దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ, ప్రసాద్, సిహెచ్ఓ జోష్నా, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు,టీబీ సీనియర్ టెక్నీషియన్ బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## పిపిపి విధానంతోనే మెడికల్ కళాశాలలు అభివృద్ధి

### టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు



మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త : పిపిపి విధానంతోనే మెడికల్ కళాశాలలు అభివృద్ధి చెందుతాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్‌లు తెలిపారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వైద్యకళాశాలల పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయం చేస్తూ ఆపార్టీ నాయకులకు లబ్దిచేకూరేలా ప్రయత్నం చేస్తున్నారన్నారు. రెండు రోజుల క్రితం వైఎస్.జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రలోని నర్సిపట్నంలో మెడికల్ కళాశాలను సందర్శించడం జరిగిందన్నారు. కేవలం రాజకీయ ఉద్దేశ్యంతోనే పర్యటన చేశారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్, ఒడిస్సా, చత్తీష్‌గఢ్, కర్నాటక రాష్ట్రాల్లో పిపిపి విధానంతో మెడికల్ కళాశాలలు ఎంతో పురోగతి సాధించాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరు అయితే ఇందులో కేవలం పాడేరు, పులివెందుల మెడికల్ కళాశాలలు మాత్రమే పూర్తి చేశారని మిగిలినవి అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ కళాశాలలు 20ఏళ్ళు అయినా పూర్తి కాని పరిస్థితి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిపిపి విధానంతో 500బెడ్స్ ఏర్పాటు చేసి ఆసుపత్రులు నడిపేలా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. మెడిసిన్ చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. జగన్ అసెంబ్లీకి వెళ్ళడు, ప్రతిపక్షం లేదన్నారు. ఒక్క అవకాశంతోనే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఒకన్నర ఏడాదిలో కూటమి ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు చైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నాయకులు రాటకొండ మధుబాబు, గుత్తికొండ త్యాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ ఆంజినేయులు, దేవా, రఫి, చల్లా నరసింహులు, మహబూబ్‌ఖాన్, దేవేంద్ర, సోము, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్యా యూనివర్సిటీ విద్యార్థికి గ్లోబల్ ఇంటర్న్‌షిప్

రాజంపేట,అక్టోబర్ 10 ప్రభాతవా



అన్నమాచార్యా విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ నాలుగవ బి.టెక్ విద్యార్థి యు. జగదీష్ జర్మనీలో నిర్వహించిన"ఆటోసాల్ వింటర్ స్కూల్" గ్లోబల్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక ఇంటర్న్‌షిప్ అనమాచార్యా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రో చాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి ప్రోత్సాహంతో స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని డా. ఎన్. శివరామి రెడ్డి (డీన్ ఆర్ డీ) సమన్వయం చేయగా, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వై. పవన్ కుమార్ రెడ్డి మద్దతు అందించారు.ఈ సందర్భంగా ప్రో చాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి, డీన్ ఆర్ డీ డా. ఎన్. శివరామి రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ వై. పవన్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. ఎస్. ఎం. వి. నారాయణ (ఏఐటిఎస్ రాజంపేట) విద్యార్థి సాధనపై అభినందనలు తెలిపారు. అదేవిధంగా, అనమాచార్యా విశ్వవిద్యాలయం చాన్సలర్ డా. సి. గంగి రెడ్డి, వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి విద్యార్థి యు. జగదీష్ విజయాన్ని ప్రశంసిస్తూ ఈ గ్లోబల్ ఇంటర్న్‌షిప్ అనుభవం భవిష్యత్తులో మరింతమంది విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణా అవకాశాలు అందించే మార్గం చూపుతుందని తెలిపారు.

## అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ పైపి.డి యాక్ట్ ప్రయోగం

రాజంపేట,అక్టోబర్ 10 ప్రభాతవా ర్త

ఎర్ర చందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ పై పి.డి.చట్టం ప్రయోగిస్తూ కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఉత్తర్వులు జారీ చేశారు. దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటకు చెందిన ఇరగం రెడ్డి ఎరగం రెడ్డి నాగ దస్తగిరి రెడ్డి గత ఎనిమిది సంవత్సరాలుగా ఎర్ర చందనం దుంగల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. 2014 వ సం. నుండి ఇప్పటివరకు కడప జిల్లాలో ఇతని పై 128 కేసులు ఉండగా అందులో 90 ఎర్ర చందనం కేసులు , 38 దొంగతనం కేసులు నమోదయ్యాయి. గతంలో ఇతనిపై మూడుసార్లు కడప జిల్లా అధికార యంత్రాంగం పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపారు. జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత కూడా ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నమోదయ్యాయి. దస్తగిరి కి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అనేక మంది అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లతో సంబంధాలున్నాయి. తమిళనాడు రాష్ట్రం నుండి కూలీలను తీసుకుని వచ్చి జిల్లాలోని అట్లూరు, గువ్వలచెరువు ఘాట్, వీరబల్లి , సుండుపల్లి ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో దుంగలను నరికించి వాటిని దుంగ లుగా చేయించి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసి అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్లకు విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ పై పి.డి చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ నచికేట్ విశ్వనాథ్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎర్రచందనం టాస్కోర్స్ అధికారి శంకర్ రెడ్డి, మైదుకూరు రూరల్ సి శివ శంకర్ లు విచారించి పిడియాక్ట్ ప్రయోగించాలని నివేదికను కడప కలెక్టర్కు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు కడప జిల్లా సెంట్రల్ జైల్ అధికారులకు దస్తగిరి రెడ్డి పై పీడియఫ్ ప్రయోగించిన విషయాన్ని సమాచారం పంపారు. ఎర్ర చందనం అక్రమ రవాణా, ఎర్ర చందనం రవాణాకు సహకరించిన వారి పై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ల దస్తగిరి రెడ్డిని అరెస్టు చేసి పి.డి చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు పొందుటకు కృషి చేసిన సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి అభినందించారు.

## అన్యాయమైన సమస్యలను పరిష్కరించండి



కడప జిల్లా పెన్షనర్ల సంఘంఫంక్షన్ హాల్ భవనంలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి అధ్యక్షతన సమావేశంలో ప్రభుత్వ పెన్షనర్లకు అనేక సమస్యలు గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం వరకు ఉన్నాయని ప్రభుత్వం న్యాయమైన సమస్యలను మరియు మాకు రావలసిన డిఆర్ అరియర్లు పిఆర్సి అరియర్లు నాలుగు ప్రభుత్వం నుండి రావలసినవి ఉన్నాయని 12 వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించుట జరగలేదని పెన్షనర్ల పరిష్కారం మార్గం చూపకపోవడం ఉద్యమాల ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోగలమని తెలియజేశారుఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తుపాకుల నారాయణ అపూర్వ సుందరి నూనె నాగేష్ చెంచు రెడ్డి సుభాన్ పలువురు వ్యక్తులు వారి అభిప్రాయం తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి నాగయ్య చలపతి గౌడ్ సత్యరాజు సభ్యులందరు పాల్గొని చర్చించుకోవడం అయినది

## క్రీడా పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిసం




బేపల్లి అక్టోబర్ 10 ప్రభాతవార్త సంబెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు శుక్రవారం జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో ఆదర్శ పాఠశాల క్రీడాకారులు ప్రతిభ చూపి పలు విభాగాలలో విజయం సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు . మండల స్థాయి లో జరిగిన అండర్ 17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ లలో విజేతలు గా నిలిచారన్నారు .అండర్ 14 విభాగం లో ఖోఖో, వాలీబాల్ లో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు అండర్ 17కబడ్డీ విభాగం లో రెడ్డయ్య, హరికృష్ణ, మహేష్, ఫాహద్ ఎంపిక అవ్వగా. అండర్ 14 ఖోఖో విభాగం లో ఉబెద్, విజయ్, నాగేంద్ర ఎంపికైనట్లు తెలిపారు . అండర్ 14 కబడ్డీ లో బాబీ, విజయ్, బాలికల విభాగం లో కావ్య,వాస్తవి, హిమవర్ష, ఎంపికైనట్లు తెలిపారు అండర్ 14 లో మహీధర్, బాబీ, యస్వంత్ అండర్ 17 వాలీబాల్ లో నంద, ఫహద్ ఎంపికయ్యారు.వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్, పీడీ షామీర్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.ఫోటో రైట్ అప్‌గెలిచిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బం

## రవీంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బద్వేలు వైసిపి నాయకులు

బద్వేల్ అర్బన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి తరపున వైస్సార్సీపీ స్టేట్ ఎక్సుక్యూటివ్ మెంబర్ గా నియమితులైన మునిసిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డి ,మున్సిపల్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి కేశవ రెడ్డి లు శుక్రవారం కడపజిల్లా గౌరవ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుతాము పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై అభిమానంతో ఈ పదవి తనకి ఇప్పించడం సంతోషకరమని , ఎల్లప్పుడూ పార్టీ అభివృద్ధికి తమ వంతు సేవలందిస్తానని తెలిపారు. జరగబోయే ఎన్నికలలో కూడా పార్టీ గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అలాగే తమ కు ఈ పదవి వచ్చేందుకు సహకరించినకడప పార్లమెంట్ సభ్యులు ఎంపీ అవినాష్ రెడ్డి , ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి ,ఎమ్మెల్యే డాక్టర్ సుధలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ పుత్తాశీరాములు,ఏరియాకన్వీనర్ చెన్నకృష్ణారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి , వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సముద్రాల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు పోలీసు నిబంధనలు పాటించాలి :వాహనాల తనిఖీలో ఎస్ఐ సత్యనారాయణ

బద్వేలు అర్బన్, అక్టోబర్ 10 ప్రభాతవార్త : వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలనిఅర్బన్ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన పోలీసు సిబ్బందితో కలిసివాహన తనిఖీలు చేపట్టాలరు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ట్రాఫిక్కద్దీ ఎక్కువైందని వాహనదారులు రోడ్లపైన ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి గురైతేఅలాంటి వారిపై చర్యలు చేపడతామన్నారు. వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబందించిన రికార్డులను సరిచూసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రికార్డులు సక్రమంగా లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. వాహనాలు తోలేటపుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అలాగేమైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. కావున వాహనదారులు పోలీసు నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. అలాగే ఆయా దుకాణాల వద్ద వాహనాలునిలపరాదని, వీరితోపాటు ఆటోలు, తోపుడు బండ్ల వారు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించలన్నారు.



## జిఎస్‌టి అమలు కాని దుకాణాలపై తనిఖీలు చేయాలి

### బివైఎస్ నాయకులు డిమాండ్



మదనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త

కేంద్ర జిఎస్‌టి అమలు కాని మెడికల్ షాపులపై తనిఖీలు చేపట్టాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం వాణిజ్యపన్నుల సహాయ కమీషనర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జిఎస్‌టి రేట్లు పట్టణంలోని పలు దుకాణాల్లో, ముఖ్యంగా మెడికల్ దుఖాణాల్లో అమలు కావడం లేదన్నారు. పాతరేట్లు ప్రకారమే అధిక ధరలకు వస్తువులను, మందులను విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్నారు. కొత్త జిఎస్‌టి వల్ల ప్రజలకు లభించాల్సిన ప్రయోజనం అందడం లేదన్నారు. ప్రజల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నా వాణిజ్యపన్నులశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సహాయ కమీషనర్ వెంటనే స్పందించి పట్టణంలోని అన్ని దుకాణాలను, మెడికల్ షాపులను తనిఖీలు చేయాలని, కొత్త జిఎస్‌టి రేట్లును అమలు చేయని వారిపై కఠిన చర్యలు తీసుకొని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలన్నారు.ఈకార్యక్రమంలో బివైఎస్ నాయకులు జిలానిబాషా, శశికుమార్, ఆది, లోకేష్, శంకర్‌నాయక్, కరుణా, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ప్రగతి సాధ్యం

### మాజీ ఎంపిపి భూదేవి




కురబలకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

వివిధ అభివృద్ధి, సంక్షేమంలో మండలాన్ని ప్రగతిపథంలో నిలబెట్టేలా లక్ష్యసాధనకు ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తేనే లక్ష్యసాధన సాధ్యమవుతుందని కురబలకోట ఎంపిపి ఎంజి.భూదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక జడ్పిటిసి బైసాని జ్యోతి నేతృత్వంలో ఎంపిపి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ప్రజాసమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి వివిధ సంక్షేమ పథకాల అమలు, పంచాయితీ స్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలపై శాఖల వారీగా చర్చించారు. ఆమె మాట్లాడుతూ అభివృద్ధి సహకారం కావాలంటే బాధ్యతతో పనిచేయాలన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యులైతే త్వరతగతిన పురోగతి సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా వివిధ ప్రజాసమస్యలపై అధికార యంత్రాంగం సత్వరం స్పందించాలన్నారు. సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ, గంగయ్య, వైఎస్ ఎంపిపి ఎన్‌విఆర్, ఎంపిటిసి ఎం.ఆనందరెడ్డి, యసానుల్లా, సర్పంచులు, సుజాత, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## ముదివేడు ప్రోహిబిషన్ ఎస్ఐగా శ్రావణి



కురబలకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త : ముదివేడు పోలీస్‌స్టేషన్ ప్రోహిబిషన్ ఎస్ఐగా పి.శ్రావణి శుక్రవారం నియమితులయ్యారు. 2024 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐగా సెలక్టు అయ్యారు. మదనపల్లె రూరల్ స్టేషన్‌లో మూడు నెలల పాటు విధులు నిర్వర్తించారు. ఇపుడు ముదివేడుస్టేషన్ ప్రోహిబిషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు.

## మోడల్‌స్కూల్ వద్ద గుంతలరోడ్డు పూడ్చివేత

నిమ్మనపల్లె, అక్టోబర్ 10 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలోని మోడల్ స్కూల్ వద్ద రోడ్డు గుంతలమయం కావడంతో విద్యార్థులు అవస్థలు పడేవారు. ఇది గమనించిన ప్రిన్సిపాల్ విద్యార్థుల సౌకర్యార్థం గుంతల పడిన రోడ్డుకు మట్టితో కప్పి రోడ్డును జేసిబితో చదును చేసి తయారు చేశారు. ఈ రోడ్డు పనుల్లో మెడల్‌స్కూల్ ప్రిన్సిపాల్‌తో పాటు కాంట్రాక్టర్ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడే ఎంపీజే రాయలసీమ ప్రాంతీయ మహాసభ..

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 10,ప్రభాత వార్త :శాంతి,న్యాయం, సమానత్వం కోసం నేడు ఎంపీజే రాయలసీమ ప్రాంతీయ మహాసభ జరుపుతున్నామని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ ఒక ప్రకటన నలోతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రస్తుతం దేశ,రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, అందులో ముఖ్యమైనవి సామాజిక, న్యాయ, ఆర్థిక,రాజకీయ, నియంతృత్వ,మతతత్వ,ఫాసిస్టు ధోరణుల వల్ల సమాజం అల్లకల్లోలం అవుతోందని ఇందులో రాజ్యాంగ సంస్థలు కూడా రాజకీయ చదరంగంలో భాగస్వాములవ్వడం కడు శోచనీయమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష సభ్యులు ముక్తియార్ పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్.

చిట్వేలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా చిట్వేలి గ్రామవాసి డాక్టర్ వేణుగోపాల్ ఎంపికైనట్లు తాను తెలిపారు. శుక్రవారం తాను మాట్లాడుతూ తన తల్లి అనారోగ్య స్థితిలో రక్త సేకరణలో ఎదురైన ఇబ్బందిని స్ఫూర్తిగా తీసుకొని ఇప్పటివరకు 105 సార్లు రక్తాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం ఆనందంతోపాటు బాధ్యతను పెంచిందని వేణుగోపాల్ అన్నారు. రక్తదానం పట్ల యువతను ప్రోత్సహిస్తూ ఖచిట్వేలి గ్రామం రక్తదాతల నిలయంఖి అన్న నానుడికి దోహదపడ్డ వేణుగోపాల్ కి అరుదైన గౌరవం దక్కడం పట్ల సామాజిక మాధ్యమాలలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఉద్యోగాల పేరుతో వ్యక్తి మోసం

### .... పోలీసులను ఆశ్రయించిన బాధితులు....

ముద్దనూరు, అక్టోబర్ 10, ప్రభాత వార్త:

మండల పరిధిలోని సోంపల్లె గ్రామమానికి చెందిన మూలి లక్ష్మిరెడ్డి అను అతను ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసపూరిత మాటలు చెప్పడంతో అతనికి డబ్బులు ఇచ్చి మోస పోయామని జమ్మలమడుగు చెందిన మోహన్ మరియు అతని మామ అయిన గంగులయ్య శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఎస్ఐ మైనుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మిరెడ్డి అను అతను రేల్వే లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఇద్దరి వద్ద దపాదపాలుగా రూ. 3 ,97000 తీసుకొని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి సంవత్సరం నుండి ఎన్ని సార్లు చెప్పిన అతను పలకక పోవడంతో బాధితులు పిర్యాదు మేరకు మేరకు ఎస్ఐ మైనుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.